విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 26,ఆగస్టు 2023

రాష్ట్రంలో జగన్ ఆరాచక పాలనకు అంతం పలకాలి

▶నంద్యాల ఏపీయూడబ్ల్యూజే జిల్లా జర్నలిస్ట్ రిలే దీక్షలకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంఘీభావం

▶ఏపీయూడబ్ల్యూజే కర్నూల్ జిల్లా నాయకుల సంఘీభావం

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రకృతి వనరులు భవిష్యత్ తరాలకు లేకుండా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దోపిడీ జరుగుతుందని, అది తప్పు అన్న ప్రతిపక్ష పార్టీలపై, మీడియాపై దాడులు, అక్రమ కేసులు పెడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్ ఆరాచక పాలనకు అంతం పలకాలనీ రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహానంది వార్త విలేకరి మధుపై దాడి చేసి, మళ్ళీ అతనిపై అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలకు జగన్ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని, మహానంది మండలంలో అటవీ భూములను వైసీపీ నాయకులు ఆక్రమిస్తే అది తప్పు అని మహానంది మండల వార్త విలేకరి మధు వార్త రాస్తే ప్రభుత్వం భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా నిజాన్ని ప్రజల ముందుంచిన విలేకరి మధుపై ఎమ్మెల్యే, అధికారుల సమక్షంలో వైసీపీ నాయకులు దాడి చేయడం, మళ్ళీ విలేకరిపైనే అక్రమ కేసు పెట్టడం జగన్ ప్రభుత్వ ఆరాచకాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. పాత్రికేయులపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడిగా ఆయన అభివర్ణించారు. పాత్రికేయులకు రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అక్రమ కేసులపై హైకోర్టును విలేకరి మధు ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని బైరెడ్డి భరోసా ఇచ్చారు. అలాగే ఏపీయూడబ్ల్యూజే కర్నూల్ జిల్లా నాయకులు నాగరాజు గౌడ్, శ్రీనివాస గౌడ్, కృష్ణా రెడ్డి,కొండప్ప, అంజి తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం పాత్రికేయులు రిలే దీక్షలో పాల్గొనగా,ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు ఖండే శ్యాంసుందర్ లాల్, ప్రింట్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, అధ్యక్షులు మధు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబు, పలువురు సీనియర్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

వసుధ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - బనగానపల్లి : వసుధ ఫౌండేషన్ ఏర్పాటు చేసి మంతెన వెంకటరామరాజు అందిస్తున్న సేవలు అభినందనీయమని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లెకు చెందిన రెండు ఆర్యవైశ్య కుటుంబాల వారు ఆర్థికంగా వెనుకబడి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరు శ్రీనయ్య వసుధ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున మొత్తం రూ. 20 వేలు ఆర్థిక సాయం మంజూరు చేశారు. ఈ మేరకు శుక్రవారం టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో బిసి రాజారెడ్డి చేతుల మీదుగా శేష ప్రసాద్ కుటుంబానికి రూ.10,000, గోట్ల శ్రీకాంత్ కుటుంబానికి రూ.10000 ల చొప్పున మొత్తం రూ. 20 వేల రూపాయలను పంపిణీ చేశారు. అలాగే యనకండ్ల గ్రామానికి చెందిన చాంద్ బాషా కు సంబంధించి ముగ్గురు పిల్లలు అంగవైకల్యంతో బాధపడుతున్నారు, వారి సమస్యను వసుధ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లగా ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున ప్రతినెల రూ. 3 వేల ప్రకారం జీవితాంతం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ స్థానిక వసుధ ఫౌండేషన్ తరుపున సేవలందిస్తున్న టంగుటూరు శీను అభినందించారు. ఈ కార్యక్రమంలో జంగంశెట్టి, భరతుడు, మల్లారెడ్డి, నాగరాజు, కృష్ణనాయక్, నరసింహారెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి, ఖాదర్, నాగిరెడ్డి , కృష్ణయ్య పాల్గొన్నారు.

బొప్పాయి పంటను దున్నేసిన రైతు

ట్రాక్టరుతో బొప్పాయి దున్నేస్తున్న రైతు

విశాలాంధ్ర - చాగలమర్రి :మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో రైతు శ్రీనివాసులు తాను సాగు చేసిన 2ఎకరాల్లోని బొప్పాయి పంటను శుక్రవారం ట్రాక్టరుతో దున్నేశారు. గతేదాది రైతు రెండెకరాల్లో బొప్పాయిని సాగు చేశారు. పంట సాగు చేసినప్పటి నుంచి వర్షాలు సరిగా పడక తెగులు బారిన పడింది.పంట దిగుబడి కాయలు చిన్నవిగా రావడంతో రైతు దిక్కుతోచని స్థితిలో పంటను ట్రాక్టరుతో దున్నేశారు. రైతుకు దాదాపు రూ. లక్ష మేర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతు కోరారు.

విద్యుత్ కోతలు నిలిపివేయాలి

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్ :అప్రకటిత విద్యుత్ కోతలు నిలిపి వేయాలని రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులు, తెదేపా నాయకులు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో మండలంలో పంటలు ఎండిపో తున్నాయని, బోర్లు, బావుల ద్వారా సాగు నీటి కోసం సరైన విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు, రైతుల ధర్నా తో దిగివచ్చిన విద్యుత్ శాఖ అధికారులు పగటి పూటనే విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల పక్షాన అండగా నిలిచిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డికి, సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

విశాలాంధ్ర - శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశైల మహాక్షేత్రంలో శ్రావణమాస రెండవ శుక్రవారం పురస్కరించుకొని ధార్మిక కార్యక్రమా నిర్వహణలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను దేవస్థానం వారు నిర్వహించారు. ఈ వ్రతంలో పాల్గొన్న అందరికీ పూజా ద్రవ్యాలను దేవస్థానం వారే సమకూర్చారు. సాంప్రదాయ బద్ధంగా ముత్తైదువులందరితో కూడా వ్రతాన్ని శాస్త్రోక్కంగా నిర్వహింప చేశారు. వరలక్ష్మి దేవి అమ్మవారికి సోడోపచార పూజలు జరిపించి ఆలయ అర్చక స్వాములు వ్రత కథను పట్టించి వ్రత మహిమ విశేషాలను భక్తులకు తెలియజేశారు. గతంలో పాల్గొన్న ముత్తైదువులందరికి కూడా అమ్మవారి శేష వస్త్రాలుగా రవిక, వస్త్రం,పూలు,గాజులు,శ్రీశైల ప్రభ మాసపత్రిక ప్రసాదాలుగా అందజేయబడ్డాయి .అందరికీ కూడా స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు అన్నప్రసాద భవనం నందు అన్న ప్రసాద వితరణ కూడా ఏర్పాటు దేవస్థానం వారే చేశారు.ఈ వ్రతం జరిపించుకోవడం వలన సకల సంపదలు ,అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ,జ్యోతిర్లింగ క్షేత్రం శక్తిపీఠం కలిసిన శ్రీశైల మహా క్షేత్రంలో ఈ వ్రతం నిర్వహించటం ఎంతో అదృష్టమని ,ఆలయ అర్చక వేద పండితులు తెలిపారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి లవన్న దంపతులు ఆలయ అర్చక వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గ్రామంలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు..

విశాలాంధ్ర - పగిద్యాల : గ్రామంలో అల్లర్లు సృష్టిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని ముచ్చుమర్రి ఎస్సై నాగార్జున శుక్రవారం హెచ్చరించారు. ప్రాతకోట గ్రామంలో బిసి, ఎస్సీ కులాలకు చెందిన ఇరువర్గాల మధ్య అంబేద్కర్ విగ్రహం నిర్మాణం విషయంలో స్థానిక దేవాలయము సమీపంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఈ విషయంపై గ్రామస్తుల సమాచారం మేరకు విషయం తెలుసుకుని ఎస్సై సంఘటనా స్థలం చేరుకుని ఇరువర్గాలను సర్దుబాటు చేశారు. ఈ విషయము స్థానిక ఎంపీడీవో వెంకటరమణ, డిప్యూటీ తహసిల్దార్, ఆధ్వర్యంలో పీస్ కమిటీ ఏర్పాటుచేసి ఇరువర్గాలను పిలిపించి గొడవలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

వర్షం కోసం ముస్లింల ప్రార్థనలు

విశాలాంధ్ర - ప్యాపిలి : పట్టణంలో శుక్రవారం బాలికల ఉన్నత పాఠశాల యందు జామియా మసీదు మౌలానా మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ముస్లింలు వర్షం కోసం ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో, జిల్లాల్లో వర్షాలు ఒక మోస్తరుగా పడుతున్నప్పటికీ ఆగస్టు మాసం ఆరంభమై మూడు వారాలు కావస్తున్నా వర్షాలు కురవకపోవడం దారుణమని, మన రైతాంగం మొత్తం వర్షం మీదనే ఆధారపడి జీవనం చేస్తున్నారని వర్షాలు రాకపోతే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుందని అంతేకాకుండా ప్రజలకు తాగునీరుకు నానా అవస్థలు పడుతున్నారన్నారు. కావున పరిస్థితిని బట్టి వర్షం కోసం ప్రార్థనలు నిర్వహించామని వారన్నారు. అల్లా కరుణించి వర్షాలు కురిపిస్తే సమస్త జీవరాశులు, సంతోషంగా ఉంటారని వారు అన్నారు. వర్షాలు పడితే చెరువులు నిండుతాయని, చెరువులు నిండితే భూగర్భ జలాలు స్థిరంగా ఉంటాయన్నారు. ఈ ప్రార్థనల్లో జామియా మస్జీద్, గంజిఖానా మస్జీద్, షాదీఖానా మస్జీద్,మదీనా హఫ్సమస్జీద్ ముస్లింలు పాల్గొన్నారు.

సోలార్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వ భూముల పరిశీలన...

● గ్రామసభ తీర్మానం అక్కర్లేదా..? సర్పంచులు

● అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసిన...జేసీ

విశాలాంధ్ర -మిడుతూరు: మండల పరిధిలోని నాగలూటి, పైపాలెం గ్రామాల్లో గ్రీన్ కో ,సోలార్ ప్రాజెక్టు కోసం కేటాయించిన వెయ్యి ఎకరాల భూములను శుక్రవారం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ముందుగా మండల కేంద్రమైన స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కు సంబంధించి బోర్డులో పేర్లు లేవని పైన జిల్లా అధికారుల పేర్లు మండల స్థాయి అధికారులు ఫోన్ నెంబర్లు లేకపోవడంతో జాయింట్ కలెక్టర్ స్థానిక అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. సుంకేసుల గ్రామానికి చెందిన బోయనాయుడు అనే రైతు తాను గత 40 సంవత్సరాల నుండి పొలం సాగు చేసుకుంటున్నానని తనకు ఆన్లైన్ లో పేరు నమోదు కాలేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాడు. వెంటనే స్పందించి నెల రోజులలో అతని సమస్య పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశించారు . వీపనగండ్ల రోడ్డులో జగనన్న కాలనీకి వెళ్లే రహదారి రెండు కిలోమీటర్ల మేర సక్రమంగా లేకపోవడంతో రహదారి నిర్మాణానికి మరమ్మతులు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కు మిడుతూరు గ్రామ సర్పంచ్ జయ లక్ష్మమ్మ భర్త బక్కన్న వినతి పత్రం అందజేశారు .అనంతరం ప్రభుత్వ భూములను పరిశీలించేందుకు వెళ్లిన జాయింట్ కలెక్టర్ కు మా గ్రామాల్లో సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టు వద్దని దీని వల్ల రైతులు తమ మూగజీవాలను మేపుకునేందుకు స్థలం లేకుండా ఎక్కడ వీళ్లు కాకుండా లేకుండా పోతుందని అంతేకాక సోలార్ ప్లాంట్ వల్ల పొలాలకు రాస్తా లేకుండా ,పంటలు పండక తీవ్రంగా నష్టపోతామని జాయింట్ కలెక్టర్ కు గ్రామస్తులు విన్నవించుకున్నారు. అంతేకాక భూసేకరణ చట్టం కింద గ్రామ సభలో తీర్మానం చేయాలని, గ్రామసభ తీర్మానం మీకు అక్కర్లేదా అంటూ గ్రామ సర్పంచులు ప్రభుత్వ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో సోలార్ కు ఎక్కడైనా అనువైన ప్రాంతం ఉంటే ఆ ప్రాంతంలో ప్రభుత్వం సోలార్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని జేసీ గ్రామస్తులకు సూచించారు. పొల్యూషన్ లేకుండా చేసేది సోలార్ అన్నారు . అంతేకాక నంద్యాల జిల్లాలో ఆరు ,ఏడు వేల ఎకరాలలో సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వం పట్టాలు అందిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి సర్పంచ్ ,వార్డు మెంబర్లు రైతులతో చర్చించి పూర్తి నివేదికను తమ దృష్టికి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ ,ఆర్డీవో మిరియాల దాస్ కు సూచించారు. అనంతరం పీరు సాహెబ్ పేట సింగిల్ విండో చైర్మన్ తమిదెల నాగ తులసి రెడ్డి ఆహ్వానం మేరకు నాగలూటి గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం ,రైతు భరోసా కేంద్రాలను పరిశీలించి అధికారుల సమక్షంలో అక్కడే ఫోటో దిగి వెళ్లిపోయారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రకాష్ బాబు, డిప్యూటీ తహశీల్దార్ షహనాజ్ ,ఆర్ ఐ మహమ్మద్ హుస్సేన్, సర్వేర్ ,కృష్ణుడు, సింగిల్ విండో చైర్మన్ తమిదెల నాగ తులసి రెడ్డి, పైపాలెం సర్పంచ్ మర్రి రామచంద్రుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘాలు జరగకుండా ఏఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

పరిశ్రమల పేరుతో మొక్కజొన్న పంట పండిస్తున్న జైన్ కంపెనీ

● ఉపయోగపడని జైన్ కంపెనీ పరిశ్రమను రద్దు చేయండి

● జైన్ కంపెనీలో పనిచేస్తున్న కూలీల అశ్వస్థత పై విచారణ చేయండి.. సీపీఐ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలో ఉన్న జైన్ పరిశ్రమలో వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చి అరతడి పంటలు పండిస్తూ వ్యవసాయ కూలీలకు పట్టమని పదిమందికి పని కల్పిస్తుందని ఉపాధి కల్పించలేని పరిశ్రమను రద్దు చేయాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జైన్ పరిశ్రమల్లో మొక్కజొన్న గుళికలు వేస్తూ అస్వస్థకు గురైన కూలీలను ఆయన హాస్పిటల్లో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం ఈ ప్రాంతా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చి అతి తక్కువ ధరలకు భూములు తీసుకున్న జైన్ పరిశ్రమ యాజమాన్యం నిరుద్యోగులకు అన్యాయం చేసిందని ఎలాంటి పరిశ్రమలు స్థాపించకుండా సీడ్స్ పేరుతో మొక్కజొన్న, కంది పంటలు వేస్తూ రసాయనిక ఎరువులు ఉపయోగిస్తున్నారని మౌలిక సదుపాయాలు కల్పించకుండా రసాయనిక ఎరువులు కూలీల ద్వారా వెయ్యడం వల్లే కూలీలు అశ్వాస్తకు గురయ్యారని,దేశం లోనే అతిపెద్ద పరిశ్రమ అని చెప్పుకునే అధికారులు ఈ విషయంపై ఏ సమాధానం చెప్తారని వారు ప్రశ్నించారు. పరిస్థితి విషమించింటే పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు.కూలీలకు బాధ్యత వహించే ఏజెన్సీ మౌలిక వసతులు ఎందుకు కల్పించడం లేదని వారు ప్రశ్నించారు. అసలు ఏజెన్సీ కంపెనీదా లేకపోతే స్వచ్ఛందంగా ఉన్నదా అని వారు ప్రశ్నించారు. జైన్ కంపెనీలో జరుగుతున్న పరిస్థితులపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి కంపెనీ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో కంపెనీ ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజు,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాపురం చెరువుకు నీళ్లు వదిలిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్మకూరు రూలర్ : ఆత్మకూరు మండల పరిధిలోని సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి సిద్ధాపురం చెరువు కి నీటిని ఎత్తి పోయడానికి కావలసిన నీరు అప్రోచ్ ఛానల్ ద్వారా నెమ్మదిగా స్టేజ్ -1 పంపు హౌస్ దగ్గరికి చేరుతుంది. స్టేజ్-1 నుండి స్టేజ్-2 కి మధ్యలో భూమిలో తీసుకెళ్లిన విద్యుత్ తీగలు పాడైనందున విద్యుత్ సరఫరా ఆగిపోయింది. మరమత్తులు చేయడానికి సుమారుగా రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి. శ్రీశైలం నియోజక వర్గం శాసనభ్యులు శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి ఆత్మకూరు మండలంలో ని రైతుల శ్రేయస్సు కొరకు విద్యుత్ తీగల మరమత్తు పనులకు తన స్వంత నిధుల నుంచి 2 లక్షల రూపాయలు ఇచ్చి హైదరబాద్ నుండి ప్రత్యేక నైపుణ్యం గల వ్యక్తులను పిలిపించారు. మరమత్తు పనులు తొందరగా పూర్తి అయ్యేలాగా చూడాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో నీటి లభ్యతను బట్టి కనీసం ఒక మోటార్ అయిన నడిపి సిద్ధాపురం చెరువుకి నీళ్లు నింపి ఆత్మకూరు మండలం రైతుల కు నీటిని అందించాలన్న సంకల్పముతో శ్రీశైలం నియోజక వర్గం శాసనభ్యులు శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి అధికారులను మరియు కార్యకర్తలను ఆదేశించారు. మరియు పనుల పురోగతిని ఎప్పటికీ అప్పుడు తెలుసుకొని తగిన సూచనలు ఇస్తున్నారు.

తాహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండలం తాహశిల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత ఎక్కువ ఉండడంవల్ల ప్రైవేటు వ్యక్తులను పిలుచుకొని వచ్చి పనులు చేయించుకుంటున్నారు.వెలుగోడు తాహశిల్దార్ కార్యాలయంలో 2018 వ సంవత్సరం నుంచి సిబ్బంది కొరత ఎక్కువ ఉందని ఇక్కడ అధికారుల పనితీరుపై ఉన్నతాధికారులు ఏరోజు పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆరోపించారు. వెలుగోడు తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, నైట్ వాచ్మెన్ లేక ఇక్కడ ఉన్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యాలయంలో చాలా సంవత్సరాల నుండి కొందరు బదిలీ కాకుండా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు.వారు కొంత అవకతవకలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనీ ప్రజలు కోరారు.

రూ,14 కోట్ల బోనస్ పంపిణీ

విశాలాంధ్ర - చాగలమర్రి : విజయ డైరీ పరధిలోని నాలుగు జిల్లాల్లో ఈ ఏడాది పాడి రైతులకు రూ 14 కోట్ల బోనస్ పంపిణీ చేసినట్లు విజయ డైరీ డిప్యూటీ డైరెక్టరు రాజేష్ పేర్కొన్నారు. మండలం లోని తోడేండ్లపల్లె గ్రామంలో విజయ డైరీ పాడి రైతులకు బోనస్,సబ్సిడీ ఎంపిపి రామిశెట్టి వీరభద్రుడు,డిప్యూటీ డైరెక్టరు రాజేష్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021లో ప్రతి లీటర్కు ఒక్క రూపాయి బోనస్ ఉండేదని, ఈ ఏడాది డైరీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి దానిని రూ 3 లకు పెంచడం జరిగిందన్నారు.డైరీకి పాలు పోసే రైతులు గేదెలు కొనుగోలు చేస్తే కొనుగోలు ధరలో 20 శాతం సబ్సిడీ రూపంలో అందజేస్తామన్నారు. రైతులు పశుగ్రాసాన్ని సాగు చేస్తే ఎకరాకు రూ5 వేలు చొప్పున అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పాడి రైతు ఇంట్లో వివాహ కార్యక్రమం ఉంటే కళ్యాణమస్తు క్రింద రూ 5 వేలు,ఒక వేళ రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే క్షీరబంధు క్రింద రూ 50 వేలు భీమా అందజేస్తామన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ గోవిందయ్య, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు,మేనేజర్ పద్మయ్య,సూపర్వైజర్ ఆనంద్,ఏజంట్ ఆలమూరు దస్తగిరి,పాడి రైతులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ గా శ్రీనాథ్

విశాలాంధ్ర - నందికొట్కూర్ : నందికొట్కూరు పట్టణంలో ని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కోట) ఫిజికల్ డైరెక్టర్ గా కొణిదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విధులు నిర్వర్తిస్తున్న సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ నంద్యాల జిల్లా నూతన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14/17 (బాల, బాలికలు)సెక్రటరీ గా శుక్రవారం నంద్యాల జిల్లా విద్యా శాఖాధికారి సుధాకర్ రెడ్డి నుండి ఆదేశాలు వెలువడ్డాయి.ప్రస్తుతం ఆయన కర్నూలు జిల్లా శాప్-కో ఆర్డినేటర్ గా శాప్ చైర్మన్ శ్రీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నేతృత్వంలో క్రీడా అభివృద్ధికి కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ సీనియరిటి ప్రాతిపదికన తనకు అవకాశం కల్పించిన జిల్లా విద్యా శాఖాధికారి గారికి ధన్యాదములు తెలిపారు. అలాగే జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో, ఐక్యమత్యంగా స్కూల్ గేమ్స్ విజయవంతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. శ్రీనాథ్ నియామకం పట్ల ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర గౌరవ చైర్మెన్ శ్రీ పురుషోత్తం రెడ్డి ,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీ నిమ్మకాయల సుధాకర్ ,రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఏ.పీ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎస్కే కరిముల్లా భాష , వైస్ ప్రెసిడెంట్ కళ్యాణ్ రావు ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్ ,నంద్యాల జిల్లా శాప్ కో-ఆర్డినేటర్ రవికుమార్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకంక్షలు తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి...

విశాలాంధ్ర-డోన్ : విద్యార్థులు రోడ్డు నిబంధనలు పాటించాలని డోన్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ అన్నారు. ద్విచక్ర వాహనల వల్ల రోడ్డు ప్రమాదాలు డోన్ సమీపన ఎక్కువగా జరుగుతున్నందు వల్ల నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి జివి శివారెడ్డి,ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకై రోడ్డు భద్రత అవగాహన సదస్సులో భాగంగా శుక్రవారం శ్రీ సుధా జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, వాహనాలు నడిపేవారికి లైసెన్స్ మరియు వాహనానికి సంబంధించిన ఇతర డాక్యుమెంట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు.హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలి లేనియెడల జరిమానా విధిస్తామన్నారు. అలాగే రోడ్డు నిబంధనలు పాటించి, ర్యాస్ డ్రైవింగ్ చేయరాదన్నారు. మలుపుల దగ్గర నిదానంగా వెళ్తూ, ఇండికెటర్,హారన్ వేయాలన్నారు.

సీపీఐ బస్సుయాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లి : 28,29 తేదీల్లో నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ జీపు జాతను విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా ఎఐటియుసి ఆర్గనైజర్ సెక్రెటరీ శివ బాలకృష్ణ, నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగిరి రాముడు వేరువేరుగా పిలుపునిచ్చారు. శివ బాలకృష్ణ, కాలింగిరి రాముడు మాట్లాడుతూ సిపిఐ పార్టీ తలపెట్టిన బస్సు యాత్ర అనుబంధంగా జీపు జాత ఈనెల 28,29 తేదీల్లో బనగానపల్లె నియోజక వర్గం, ఆర్లగడ్డ నియోజకవర్గం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 28వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు పెట్రోల్ బంక్ సర్కిల్ నందు జీపు జాత ప్రారంభమై అవుకు మీదుగా కొలిమిగుండ్లకు చేరుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు,కార్యకర్తలు, సానుభూతిపరులు, కర్షకులు, కార్మికులు,పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్షుడు కుళాయి స్వామి, ఎమ్మార్పీఎస్ పెద్ద మునయ్య,ఖాదర్ బాషా, సుబ్బయ్య పాల్గొన్నారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని అహోబిలం గ్రామానికి చెందిన పద్మావతి (37) దేవస్థానంలో స్వీపర్ గా పనిచేస్తుంది. రోజువారి విధులలో భాగంగా విధులకు వెళ్లి డ్యూటీ ముగించుకొని ఇంటికి వచ్చింది. మధ్యాహ్నం ఇంటి నుంచి బయలుదేరి త్వరగా వస్తానని చెప్పి అహోబిలం మఠం వెనకాల ఉండే బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలిసిన వెంటనే బంధువులు ఆమెను 108 వాహనంలో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అంగరంగ వైభవంగా వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర - పాణ్యం : ప్రముఖ శైవ క్షేత్రం మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు వరలక్ష్మి వ్రతం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని ఆలయ కార్యనిర్వణ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో తెల్లవారుజామున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకములు అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించి,దేవస్థాన కళ్యాణ మండపం నందు వరలక్ష్మీదేవి విగ్రహం అలంకరించి, భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున మహిళలు వరలక్ష్మి వ్రతమును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వరలక్ష్మీ వ్రత విశిష్టతను వేద పండితులచే మహిళలకు తెలియజేయడం జరిగింది. మహిళలకు దేవస్థానం ఆధ్వర్యంలో పసుపు కుంకుమ రవిక పూలు అమ్మవారి ప్రసాదం అందజేయడం జరిగింది.అనంతరం హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో అర్చకులు నారాయణస్వామి,సురేష్ స్వామి,రోహిత్ స్వామి,ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి పంచలోహ కవచం బహుకరణ

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని రామాపురం బెలుం గ్రామాల మధ్య వెలిసిన శ్రీ పొలిమేర పెద్దమ్మకు శ్రావణమాస శుక్రవారం సందర్భంగా పంచలోహ కవచమును బహుకరించారు. కొలిమిగుండ్ల మండలం బెలం గ్రామానికి చెందిన కరకర మహేశ్వర్ రెడ్డి, లక్ష్మీ దంపతులు, రఘురాముడు, నాగమల్లేశ్వరి దంపతులు పెద్దమ్మ అమ్మవారికి పంచలోహ కవచమును పురోహితుడు ప్రసాద్ ఆధ్వర్యంలో బహూకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి రఘురాముడు, బాచం వెంకట శివారెడ్డి, దస్తగిరి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఆడపిల్లకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు పూర్తయిన తర్వాత వివాహం చేయడం అన్ని విధాలా శ్రేయస్కారమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె రమాదేవి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని కోటకందుకూరు గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణానికి బిజెపి తాలూకా ఇంచార్జ్ భూమా కిషోర్ రెడ్డి 20వేల రూపాయలు విరాళంగా అందజేశారు. శుక్రవారం కోట కందుకూరు గ్రామస్తులు భూమా కిషోర్ రెడ్డిని కలిసి వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. వెంటనే స్పందించిన భూమా కిషోర్ రెడ్డి 20,000 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కిషోర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 26,ఆగస్టు 2023

నర్సింగ్ విద్యార్థిని మృతి

విశాలాంధ్ర-హొలగుంద : మండలంలోని లింగదహళ్లిలో గత వారంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న నర్సింగ్ విద్యార్థిని గీత శుక్రవారం కోలుకోలేక మృతి చెందిందని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. వైద్య చికిత్స కోసం బళ్ళారి విమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా వైద్య చికిత్స అందించిన కోలుకోలేక మృతి చెందిందని అన్నారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. మృతి పట్ల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా ఏడ్చారు విద్యార్థిని మృతి పట్ల లింగదహళ్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. విద్యార్థిని కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పాలకుల విధానాలు ప్రమాదకరం

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర- పత్తికొండ: కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలు ప్రమాదకరంగా ఉన్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పేర్కొన్నారు. మండలంలోని దూదేకొండ గ్రామంలో గురువారం రాత్రి ఏర్పాటుచేసిన సీపీఐ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ ప్రజల బాగోగులను ఏమాత్రం పట్టించుకోకుండా పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య మానవులు కొనలేని విధంగా పెంచేశారని తెలిపారు. మోడీ అధికారంలోకి రాకముందు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తెప్పిస్తామని హామీలు ఇచ్చి, అధికారం చేపట్టి 9 ఏళ్ళు అయినా ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించారని విమర్శించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన అస్తవ్యస్తంగా తయారైందని సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకుండా మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తూచా తప్పకుండా పాటిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని రక్షించుకుందాం-దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సీపీఐ చేపట్టిన బస్సు యాత్ర బహిరంగ సభ సెప్టెంబర్ రెండవ తేదీన పత్తికొండలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలు,రైతులు,వ్యవసాయ కూలీలు, కార్మికులు, విద్యార్థి,యువజన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ శాఖ కార్యదర్శి రాముడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, కృష్ణయ్య, పెద్ద ఈరన్న, పాల్గొన్నారు.

జిల్లాలో కరెంటు కోతలులో వోల్టేజితో ఇబ్బందులు

విశాలాంధ్ర - కర్నూలు : ఉమ్మడి కర్నూలు జిల్లాలో అరకొర వర్షాల వల్ల రైతాంగం వేసుకున్న పంటలు వాడు బట్టి ఎండిపోతున్నాయని, బోరు బావుల్లో ఉన్న నీటితో వాడు పట్టి ఎండిపోవు దశలో లోవోల్టేజి కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్న పైరులను కాపాడుకోవడానికి రైతాంగం విఫల ప్రయత్నం చేస్తున్నారు వర్షాలు లేకపోగా, విపరీతమైన వేడి గాలులు తోడై పంటలన్నియు ఎండిపోయే దశలో ఉన్నదవి వేసుకున్నకొంత పంటనన్న కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడుతున్నారని తెలిపారు. వీటన్నిటికీ తోడు కరెంటు కోతలు, లో వోల్టేజ్ సమస్య వలన రైతుల కరెంటుమోటార్లు కాలిపోతున్నాయని విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి కరెంటు కోతలను నివారించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని, ఆలస్యమైతే అన్నదాతలలో విద్యుత్ శాఖపై తీవ్రమైన వ్యతిరేకత వస్తుందన్నారు.

జనసేన కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో శుక్రవారం మండల నాయకుల రాజు, సుభాన్‌లు జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జి వాల్మీకి లక్ష్మన్న అధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జీ లక్ష్మన్న కార్యకర్తలను ఉద్దేసించి మాట్లాడుతూ జనసేన కార్యకర్తలు అందరూ ఐక్యమత్యంతో కలిసి సైనికుల్లా పని చేసి పార్టీని బలపరచాలని అన్నారు. 2024లో జరుగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి జనసేన పార్టీ గెలుపు పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలుపు ఖాయమని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో పర్యటించి జనసైనికులను చైతన్య పరచి జనసేన పార్టీని నియోజకవర్గంలో పటిష్టపరుస్తానని మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి లక్ష్మన్న తేలిపారు. కోసిగి మండలం, కౌతళం మండలం కొన్నిగ్రామాలలో పర్యటించి జనసైనికులకు చైతన్య పరచడం జరిగిందన్నారు. అందులో భాగంగా పెద్దకడబూరు మండలంలోని బసలదొడ్డి గ్రామం లో కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మల్లిఖార్జున, రాఘవ రెడ్డి, నరేశ్, బాష, జమీరు,రామకిష్ణ,నవీన్,వీరేష్ జనసైనికులు పాల్గొన్నారు.

కనకదాసుడి విగ్రహ ప్రతిష్టను చేపడతాం

విశాలాంధ్ర - హొళగుంద : ఆలూరు నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో కురువ కులస్తుల ఆరాధ్య దైవం భక్త కనకదాసుడి విగ్రహాన్ని ప్రతిష్ట చేయబడతామని కురువ సంఘం నాయకుడు మార్లమడకి కృష్ణమోహన్ అన్నారు. సిద్దేశ్వర రైస్ మిల్ ఆవరణంలో కురువ కులస్తుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లో పరిశ్రమలు నెలకొల్పి పదివేల మందికి ఉపాధి కల్పిస్తానని ,కనక గురు పీఠాన్ని స్థాపిస్తామని ,కమ్యూనిటీ హాళ్లు నిర్మించి కురువ కులస్తులకు అన్ని విధాల అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు .కురువు కులస్తులు అభివృద్ధి చెందడానికి అన్ని విధాల ముందు ఉంటానన్నారు. బళ్లారి నగర కార్పొరేషన్ మాజీ ఉప మేయర్ శశికళ కృష్ణమోహన్ మాట్లాడుతూ కురవ కులస్తులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా రాణించాలని విజ్ఞప్తి చేశారు. ఐక్యంగా ఉండి వర్గ విభేదాలు లేకుండా కలిసికట్టుగా ఉండాలని కోరారు. కురువలు దౌర్జన్యపరులు కాదని మితవాదులుగా,సౌమ్యులుగాగ్రామాల్లో శాంతియుతంగా జీవిస్తూ ఉంటారని అదే కనకదాసుడి ఆశీర్వాదం అన్నారు .ఆలూరు లేక ఆదోనిలో జరిగే కురువ మహా గర్జను విజయవంతం చేయాలని అందరూ ఏకతాటిపై నిలిచి మహా గర్జనను సక్సెస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం గౌరవాధ్యక్షులు ఖాళీక ప్రసాద్, కోయిల తోట గాదలింగ ,ఎల్లార్తి గద్దం దుర్గన్న ,బీరప్ప ,శేషన్న, వెంకోబా ,చంద్ర ,రాజు ,పెద్దహట మల్లయ్య ,కురువ కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుండి దశమి ఉత్సవాలు...

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని తంగారడొన గ్రామంలో కొలిచే వారికి కొంగుబంగార గా వెలిసిన చింతల ముని,నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు నేటి నుండి సోమవారం వరకు జరుగుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పార్వతి,సర్పంచు శంకరమ్మ,ఎంపీటీసీ నరసప్ప,గ్రామ పెద్దలు సీతారామరెడ్డి,వెంకన్న, మాజీ ఎంపిటిసి జయలక్ష్మి,తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో చింతలముని, నల్లారెడ్డి స్వాములు గురువు శిశువులు బంధానికి ప్రత్యేకంగా ఈ దశమి ఉత్సవాలు జరుగుతాయిన్నారు. దశమి ఉత్సవాలు సందర్భంగా చింతలముని,నల్లారెడ్డి స్వాముల ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. దశమి ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం చింతలముని, నల్లారెడ్డి స్వాముల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు.

పెద్దమ్మవ్వ 13వ వార్షికోత్సవ ఉత్సవాలు

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని ఉప్పర వారి కట్ట దగ్గర వెలసిన పెద్దమ్మవ్వ 13వ వార్షికోత్సవాలను ఈనెల 27వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు భాస్కర్, నరసింహమూర్తి, రవి, వెంకటేష్ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం పెద్దమ్మవ్వకు గణపతి పూజ, పంచామృతాభిషేకాలు,పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని వివరించారు. భక్తాదులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

వైసీపీ విజయానికి సైనికుల్లా పని చేయాలి

విశాలాంధ్ర, పెద్దకడబూరు : 2024 ఎన్నికల్లో వైసీపీ విజయానికి సచివాలయ కన్వీనర్లు సైనికుల్లా పని చేయాలని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దకడబూరులోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం ఆవరణంలో వైసీపీ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని మరో మారు గెలిపించుకోవాలని కోరారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు, వైసీపీ ప్రభుత్వం భీమా సౌకర్యం కల్పించిందని, ఇందుకు సంబంధించిన ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. సచివాలయ కన్వీనర్లకు 10 లక్షలు, గృహసారథులకు 2 లక్షలు భీమాను ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘురామ్, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి, నాయకులు గజేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, పూజారి ఈరన్న, చంద్రశేఖర్, జాము మూకన్న, ఆయా గ్రామాల సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

రాజకీయ కొత్త బిచ్చగాళ్ళ మాటలు ప్రజలు నమ్మవద్దండి...

విశాలాంధ్ర - హొళగుంద : ఆలూరు నియోజకవర్గంలో రాజకీయ కొత్త బిచ్చగాళ్ళ మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు సమీపిస్తు న్న తరుణంలో రాజకీయ కొత్త బిచ్చగాళ్లు ప్రజలకు మాయ మాటలు చెప్పి ఆవాకుల చెబుతూ మోసం చేయడానికి వస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. లింగదహళ్లిలో శుక్రవారం గడపగడప కు మన ప్రభుత్వ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం దేవరగట్టు మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ,సర్పంచ్ పద్మావతమ్మ ,ఎంపీటీసీ రత్నమ్మ ,సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున ఎంపీటీసీ మల్లికార్జున, వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్లా, వైసీపీ నాయకుడు ఈసా,విరుపాక్షి రెడ్డి, శ్రీధర్ ఆచారి ,మారుతి ,మౌనేశా, శంభు లింగ ,భీమ్ రెడ్డి,క్రిష్టప్ప,మేల్ గిరి జయన్న ,శేషప్ప ,అనుమప్ప ,కుమారస్వామిపాల్గొన్నారు. ఆంజనేయ స్వామి గుడి ఆవరణంలో జరిగిన సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి అన్యాయం చేయలేదని అందరికీ సమస్యలు తీర్చి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటి గడపను తొక్కుతున్నానన్నారు .మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతూ ఊరులో తిరుగుతున్నారని అలాంటి వారి మాటలు వినకుండా వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .మంత్రి జయరాంకు వైకాపా నాయకులుమేళా తాళాలతో ఘనంగా స్వాగతించి పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎస్ఐ శ్రీనివాసులు.నాగేంద్రబాబు గ్రామ సచివాలయ వాలంటీర్లు .సిబ్బంది తదితరులు పాల్గొన్నారుజ నర్సింగ్ విద్యార్థిని మాల గీత ఆత్మహత్య చేసుకుని మరణించి నందున కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అందించారు.

కిడ్నీ వ్యాధి బాధిత మహిళా ఉపాధ్యాయురాలు కు ఫ్యాప్టో చేయూత

విశాలాంధ్ర - కర్నూలు : నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు పట్టణంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పేటలో సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఏ నాగలక్ష్మి కిడ్నీలు పాడై మెడి కవర్ ఆసుపత్రిలో డయాల సిస్‌తో బాధపడుతుండడంతో ఫ్యాప్టో కర్నూలు జిల్లా శాఖ స్పందించి కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి ఉపాధ్యాయిని,ఉపాధ్యాయుల నుండి విరాళాలుగా రూ, 3,50,000 (అక్షరాల మూడు లక్షల యాభై వేల రూపాయలు) సేకరించి ఆర్థిక సహాయంగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.రంగారెడ్డి చేతుల మీదుగా ఆమెకు అందజేయడం జరిగినది. దీనికి జిల్లా విద్యాశాఖ అధికారి స్పందిస్తూ తన వంతు ఆర్థిక సహాయం కూడా రూ,.5000 లు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా చైర్మెన్, సెక్రెటరీ జనరల్ యస్. గోకారి, జి.తిమ్మప్ప లు మాట్లాడుతూ ఆపదలో చేసిన సహాయం చిన్నదైనా కొండంత అండగా ఉంటుందని, ఇటువంటి కార్యక్రమాలకు ఫ్యాప్టో జిల్లా శాఖ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఇందులకు బాధితురాలు నాగలక్ష్మి మాట్లాడుతూ కష్ట సమయంలో నాకు ఆర్థిక సహాయం చేసిన కర్నూలు జిల్లా ఫ్యాప్టో కు, జిల్లా విద్యాశాఖ అధికారి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు కే.ప్రకాశ్ రావు, హెచ్.తిమ్మన్న, జి.హృదయ రాజు, విరాళాల సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరించిన దేవలి ప్రసన్న రాజు, నారాయణ స్వామి, సహకరించిన జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు టి.కే జనార్దన్,యస్.యం జయారాజు,యం.రంగస్న,రత్నంఏ సేపు, నారాయణ ,శ్రీనివాస యాదవ్,ఇస్మాయిల్,మరియానందమ్,భాస్కర్, సుధాకర్, సేవా నాయక్‌లు అందరికీ కర్నూలు జిల్లా ఫ్యాప్టో పక్షాన అభినందనలు తెలిపారు.

ఇలా అయితే ముందుకు వెళ్ళేది ఎలా......!

ఆయకట్టు రైతులు సాగు నీరు తరలింపు

విశాలాంధ్ర - చిప్పగిరి: తుంగభద్ర నుండి హెచ్ ఎల్ సి కెనాల్ ద్వారా ఆలూరు బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న ఆయకట్ట రైతులకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో కాలువకు ఇరువైపులా పెరిగిన ముళ్ళ కంపలను తొలగించి చివరి ఆయకట్టు వరకు ఆగు తాగునీరు అందించాలని ఈ మధ్యనే పనులు చేయించడం జరిగింది. మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామం తో పాటు మండల పరిధిలోని బంటన హాల్, గుమ్మనూరు, ఏరూరు, కాజీ పురం, దేగల హాల్, బెల్డోన, తిమ్మాపురం, నగర డోన, అదేవిధంగా హాలహర్వి మండల పరిధిలోని మల్లికార్జున పల్లి, కొక్కర చెడు, అర్థ గేరి గ్రామాల ఆయకట్ట రైతులతో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులు సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశము నందు ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ ఆలూరు బ్రాంచ్ కెనాల్ పై నాన్ ఆయకట్టు రైతులు అక్రమంగా డీజిల్ మోటర్ల ద్వారా సాగునీరును తరలిస్తే పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ ఇవి ఏవి పట్టినట్లు నాన్ ఆయకట్ట రైతులు ఆలూరు బ్రాంచ్ కెనాలపై యదేచ్చగా డీజిల్ మోటార్లను అమర్చి పైపులు ద్వారా కిలోమీటర్లు పొడవున నీటిని తరలిస్తే ఆయకట్టు రైతులకు నీరు అందేది ఎలా అని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్ అధికారులు అక్రమంగా కెనాలపై డీజిల్ మోటార్ల అమర్చిన రైతులపై నాకు నా చర్యలు తీసుకొని ఆయకట్టు రైతులకు సాగునీరు అందే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అగ్నిపత్ వీరునికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - ఆదోని రురల్ : మండలంలో మారుమూల గ్రామము సాంబగల్లులో కుల, మత తేడా లేకుండా ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, -తమ కుమారుడు దేశ సేవ చేయటం గర్వకారణం అన్న తల్లిదండ్రులు,,సాంబగల్లు గ్రామములో అగ్నిపత్ కింద సెలెక్ట్ అయి బొంబాయిలో శిక్షణ పూర్తి చేసుకుని గ్రామానికి చేరుకున్న అగ్ని వీరుడు సూరి పోగుల ఉదయ్ కుమార్ (శీను) కు బంధువులు, గ్రామస్తులు, పెద్దలు ఘన స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ తల్లి తండ్రులు మమత ,ఆరోగ్యప్ప మాట్లాడుతూ మాకు ఇద్దరు కుమారులని వారిలో పెద్దవాడు జయరాం, ఎంబీఏ ,పూర్తి చేసుకుని ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం నిర్వహిస్తున్నాడు. అలాగే రెండవ కుమారుడు ఉదయ్ కుమార్ ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ఆదోని ఆర్.సి.యం స్కూల్ 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ మండగిరి నందు ఆదోని సాయి డిగ్రీ కాలేజ్ డిగ్రీ వరకు విద్యాభ్యాసం చేశారన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్ని పత్ స్కీమ్ నందు ఎన్నికయి ప్రస్తుతం అహ్మద్ నగర్ మహారాష్ట్ర లో 8 నెలల శిక్షణ పూర్తి చేసుకొని తమ దగ్గరకు దేశ సైనిక దుస్తులను ధరించి తమ గ్రామానికి రావడం తమకు ఎంతో గర్వకారణం అన్నారు. కావున మన గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాల స్థాయి రావాలంటే పిల్లలు ఆశయంతో చదవాలని అలాగే తల్లిదండ్రులు వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని తెలియజేశారు. అనంతరం ఆర్సియం చర్చ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలోగురువులు ఫాదర్ రాజేష్,ఫాదర్ జోసఫ్, జ్ఞాన ప్రకాష్ ప్రత్యేకంగా ప్రార్థనలు చేసి కార్యక్రమాన్ని ముగించారు .ఈ కార్యక్రమంలో బాలన్న ,హనుమంతు ,అంతోని ,ఇన్నయ్య ,రాయప్ప, చిన్నప్ప ,మోహన్ రాజ్, దేవదాసం ,రఘు ,జోసఫ్ థామస్ అధిక సంఖ్యలో మహిళలు ,పిల్లలు, పాల్గొని అభినందించారు.

కలెక్టర్ ను కలిసిన టిడిపి సీనియర్ నాయకుడు

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కర్నూలు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సృజన మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించిన టిడిపి సీనియర్ నాయకుడు గౌరు చరిత వెంకట రెడ్డి పాణ్యం మాజీ శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టర్ సృజనకు పూల బొకెన అందజేసి పాణ్యం నందికొట్కూరు వారిగా ఉన్నటువంటి సమస్యలను ఆమెకు వివరించారు. ఆమె ఆ సమస్యలను పరిష్కరించుకు సానుకూలంగా స్పందించారు.

ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలో మేజర్ గ్రామపంచాయతీ మండిగిరిని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండలంలోనే అభివృద్ధి గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి శేషిరెడ్డి అన్నారు. శుక్రవారం బిసి కాలనీలో డ్రైనేజీ,సిసి రోడ్లు నిర్మాణం చెపడుతున్న సందర్భంగా శేషి రెడ్డి విశాలాంధ్ర పత్రికతో మాట్లాడారు. మండిగిరి గ్రామంలో శాంతి ఎస్టేట్,శ్రీదేవి ఎస్టేట్,బిసి కాలనీలో ప్రజలు ప్రధానంగా డ్రైనేజీ,సిసి రోడ్డు సమస్యలు ఎదుర్కొంటున్నరని ఎమ్మెల్యే తనయుడు జయ మనోజ్ రెడ్డి,ఎంపీడీవో గీతావాణి దృష్టికి తీసుకువెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించి కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారని గుర్తు చేశారు. దాదాపు రూ,,40 లక్షల సిసి రోడ్డు,డ్రైనేజీ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని చెప్పుకొచ్చారు. మండిగిరి గ్రామపంచాయతీలో అధికంగా నివాస గృహాలు ఉండే ప్రాంతాలలో దాదాపు 80 శాతం సిసి రోడ్డు,డ్రైనేజీ సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలియజేశారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి చేపట్టేందుకు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చెప్పినట్లు చెప్పుకొచ్చారు. గ్రామాన్ని అన్ని విధాలుగా సహకరించేందుకు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సహాయ సహకారాలు సంపూర్ణంగా ఉన్నాయని గ్రామ ప్రజలు ఎవ్వరు కూడా ధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. శశి రెడ్డి జరుగుతున్న సిసి రోడ్ నిర్మాణాన్ని ఎటువంటి నాణ్యత లోపం లేకుండా దగ్గరుండి చేయించడం జరిగింది. జిల్లా పరిషత్ పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉలిగప్ప,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

నగరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఎలక్ట్రికల్ లైన్ డిటిఆర్ నిర్వహణ పనుల దృష్ట్యా 26వ తేది శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు నగరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఈ ఈ రమేష్, డిఈ రాజా రామ్మోహన్ రెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బి.రోడ్ సెక్షన్‌లోని యన్.టి.ఆర్ నగర్,ప్రకాష్ రెడ్డి నగర్, లెప్రసీ కాలనీ,బోసిరెడ్డి కాలనీ,ఎలుకూరు బంగ్లాస్, వసుందర అపార్ట్మెంట్స్ మరియు హైట్స్ తో పాటు చుట్టు పక్క ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపోయివేయడం జరుగుతుందని, వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పేదల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం అని వారి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లుకుంట ఈఓఆర్డి జనార్ధన్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అర్హుత ఉండి పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకోరావాలని తెలిపారు. పైకోటలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు ప్రదీప్ రెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, వైస్ ఎంపీపీ ఇర్ఫాన్ దేశాయ్, సర్పంచ్ ఇస్మాయిల్, నాయకులు రవిచంద్రా రెడ్డి, గజేంద్రరెడ్డి, విజయేంద్ర రెడ్డి, పూజారి ఈరన్న, చంద్రశేఖర్, సత్యగౌడ్, విజయ కుమార్, నర్సింగప్ప, విద్యాకమిటి చైర్మన్ నాగేష్, ఉచ్చప్ప, వైస్ చైర్మన్ చిన్న తిక్కన్న, లక్ష్మన్న, జాము మూకన్న, ముక్కరన్న, అర్లప్ప, షేర్ ఖాన్, ఆర్ ఐ మహేష్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, ఏపీవో రామన్న, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీకార్యకర్తలు,వాలంటీర్లు పాల్గొన్నారు.

సీపీఐ బస్సు యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మంత్రాలయం: రాష్ట్రాన్ని కాపాడండి దేశాన్ని రక్షి ంచండి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. శుక్రవారం మంత్రాలయం తాలూకా సమావేశం మంత్రాలయంలో జరిగి ంది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబిరసూల్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు,భాస్కర్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునెప్ప మాట్లాడుతూ మాట్లాడుతూ సెప్టెంబర్ 2న ఆలూరు, పత్తికొండ .కర్నూల్‌లో సిపిఐ బస్సు యాత్ర జరుగుతుందన్నారు. రైతులు కార్మికులు ప్రజలు అందరూ కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శులు వీరేష్ ,లక్ష్మణ్ నాయక్ , గోపాల్ ,వీరన్న ,పార్టీ కార్యకర్తలు ,ప్రజా సంఘాల నాయకులు జాఫర్ ,పటేల్ ,నరసింహులు ,కుమ్మరి చంద్ర , తిక్కన్న, వీరేష్ ,గోపాల్ ,తదితర మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆస్పరి : రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర సెప్టెంబర్ 2వ తేదీన ఆలూరు పట్టణానికి చేరుకుంటుందని ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, మండల కార్యదర్శి విరుపాక్షి లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో బస్సు యాత్ర వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం సస్య శ్యామలానికై వేదావతి సముద్రాభివృద్ధికి 8 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ఆస్పరి మండలాన్ని ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి త్రాగునీరు సాగునీరు వర్తింపచేయాలని, దేవనకొండ మండలంలో సమీకరణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2న ఆలూరుకు వస్తున్న బస్సు యాత్రలో సీపీఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కే.రామకృష్ణ తో పాటు సీపీఐ రాష్ట్ర నాయకులు కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆలూరు లో జరుగు భారీ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, రైతులు, విద్యార్థులు, మేధావులు యువతి యువకులు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు ఉరుకుందప్ప, రంగన్న, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్ర జయప్రదం చేయాలని,ఆలూరులో సెప్టెంబర్ 02వ తేదీన ఉదయం 11 గంటలకు స్థానిక పాతబస్టాండ్ నందు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ దేవనకొండ మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయం నందు గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కె.మద్దిలేటిశెట్టి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు,పట్టణ సహాయ కార్యదర్శి వి.రాజశేఖర్,ఏఐఎస్ఎఫ్ మండల సమితి సభ్యుడు సురేంద్ర,రైతు సంఘం మండల సీనియర్ నాయకుడు తిమ్మప్ప, సీపీఐ నాయకులు నరసింహులు, ప్రసాద్, రషీద్, కోదండ,రాజన్న, భాష,యువజన సంఘం నాయకులు రామంజి, సూరి, విజయ్,సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.